# యోగ్యతలు మరియు పెద్దలను నియమించడం

దేవుడు అనుగ్రహించిన పాత్రను పెద్దలు నెరవేర్చగలుగునట్లు ప్రభువు సంఘం యొక్క కాంగ్రిగేషన్ పెద్దలను ఎలా సంపాదించుకొంటుంది? సాధ్యమైనంత కొద్ది మాటల్లో దీన్ని పెట్టాలంటే, (1) ఆ స్థానానికి మనుష్యులు యోగ్యతలను పొందియుండాలి, మరియు (2) వారు ఆ పనికి నియమింపబడాలి. యోగ్యులై యుండాలంటే వారేమి చేయాలి? అప్పుడు యోగ్యతలు పొందిన వారిని ఎలా నియమించాలి? బైబిలు నాయకత్వం గూర్చిన ఏ చర్చలోనైనా, ఈ రెండు ప్రశ్నలకు జవాబు చెప్పవలసి యుంటుంది.

## పెద్దల యొక్క యోగ్యతలు

స్థానిక సంఘంలో పెద్దలను గూర్చిన అంశం ఎప్పుడు వచ్చినా, ఎక్కువగా చర్చించబడే ప్రశ్నలు పెద్దల యోగ్యతలకు సంబంధించినవై యుండడానికి ఎక్కువ అవకాశముంది. ఒకరికంటే ఎక్కువ మంది బిడ్డలను పెద్ద కలిగియుండాలా? అతని బిడ్డలందరు నమ్మకమైన క్రైస్తవులై యుండాలా? అతని భార్య చనిపోతే అతడు రాజీనామా చేయాలా? "యోగ్యతలను" గూర్చి మనకున్న ముందటి భావాలు, మరియు పెద్దల పని విషయంలో మనకుండే అక్కరలేనితనం పేద ప్రాధాన్యతలను తెలుపుతూ ఉంటాయి. అయినప్పటికి, ఒక పురుషుడు పెద్దగా నియమింపబడడానికి ఏమి అవసరమో గ్రహించడానికి దేవుని గైడెన్సును మనం వెదకవలసియుంది.

### యోగ్యతలు క్రింద యివ్వబడ్డాయి

పెద్దల కొరకైన యోగ్యతలు రెండు లేఖన భాగాల్లో యివ్వబడ్డాయి. మొదటిది 1 తిమోతి 3:2–7, అది యిలాటి ముందు మాటతో ప్రతిపాదించబడింది: "ఎవడైనను అధ్యక్షపదవిని ఆశించినయెడల అట్టివాడు దొడ్డ పనిని అపేక్షించుచున్నాడను మాట నమ్మదగినది KJV." "ఇది నమ్మదగిన ప్రతిపాదన: ఎవడైనను పై విచారణచేయు పదవిని ఆశించిన యెడల, చేయుటకు

అది శ్రేష్ఠమైన పనియైయున్నది." (NRSV: ఈ మాట  ఖాయం: "అధ్యక్ష పదవిని ఆశించిన ఎవడైనను, కీర్తిగల పనిని కోరుతున్నాడు.") పెద్దగా ఉండుటలో గల యోగ్యతలో "అపేక్ష,"  లేక కోర్కె అనేది ఒకటియైయున్నట్టు నమ్మేలా యిది కొందరిని నడిపించింది. ఏది యెలాగున్నా, ఒక మనిషి పెద్దగా పని చేయడానికి యిష్టపడాలనేది సత్యం. ఆ పనికి నియమింపబడకముందు – కనీసం అతడు ఆ పదవిని అపేక్షించాలి.

పెద్ద కలిగియుండవలసిన యితర గుణగణాలను పౌలు ప్రస్తావించుకొంటూ వెళ్లాడు. తేటపరచడం కొరకు యితర తర్జుమాలు చేర్చబడ్డాయి.[1]

1. *"నిందకు అదిగమించినవాడు";* KJV – "నిందారహితుడు"; ASV – "నిందలేనివాడు' '; Knox – "తనయందు దోషము కనబడని ఒకడు"; Phi – "నిందలేని పేరుగలవాడు' '; Tay –"ఎవని జీవితానికి విరోధంగా మాట్లాడబడదో"; RSV, NIV, NRSV – "నిందకు అదిగమించినవాడు."

2. "ఏక పత్నీ పురుషుడు"; KJV, RSV – "ఏక పత్నీ పురుషుడు"; Wms – "ఒకే ఒక భార్యను కలిగియుండాలి"; NEB – "తన ఒకే భార్యకు నమ్మకమైనవాడు"; Mof, NRSV –"ఒకేసారి పెండ్లాడినవాడు"; NIV – "ఒకే భార్యకు భర్త అయినవాడు."

3. *"మితానుభవుడు, జాగ్రత్తగలవాడు, గౌరవనీయుడు";* KJV – "మెలుకువగలవాడు, స్వస్థబుద్ధిగలవాడు, మంచి ప్రవర్తనగలవాడు"; RSV – "మితానుభవుడు, బుద్ధిగలవాడు, గౌరవనీయుడు"; ASU – "మితానుభవుడు, స్వస్థమనస్సుగలవాడు, గౌరవనీయుడు"; NASB – "మితానుభవుడు, జాగ్రత్తగలవాడు, గౌరవనీయుడు"; NIV – "మితానుభవుడు, తన్ను స్వాధీనపరచుకొన్నవాడు, గౌరవనీయుడు"; NRSV – "మితానుభవుడు, బుద్ధిగలవాడు, గౌరవనీయుడు (లేక మర్యాదస్థుడు. )."

4. *"అతిథి ప్రియుడు";* KJV – "ఆతిథ్యము చేయువాడు"; Bas – "తన యింటిని అతిథులకు ఫ్రీగా తెరచియుంచువాడు"; Alf, RSV, NIV, NRSV – "ఆతిథ్య మిచ్చువాడు."

5. *"బోధింప సమర్థుడు";* KJV, NIV – "ఉపదేశింపగలవాడు"; RSV, NRSV – "తగిన ఉపదేశకుడు"; Con – "ఉపదేశించుటలో నేర్పుగలవాడు"; Wey – "ఉపదేశించు వరము గలవాడు"! Ber – "ఉపదేశించుటకు యోగ్యతగలవాడు"; NEB – "మంచి ఉపదేశకుడు."

6. *"మద్యపాని కానివాడు లేక కొట్లాటకు పోనివాడు";* KJV – "ద్రాక్షారసమునకు యిచ్చుకోనివాడు, కొట్టనివాడు"; RSV – "త్రాగుబోతు కానివాడు, ఆగ్రహించనివాడు"; ASV – "త్రాగుడుకు పోనివాడు, కొట్లాటకు పోనివాడు"; NASB – "మద్యపాని కానివాడు లేక కొట్లాటకు పోనివాడు"; NIV – "ఎక్కువ ద్రాక్షారసమునకు యిచ్చుకోనివాడు, ఆగ్రహించక సాధువైనవాడు"; NRSV – "త్రాగుబోతుకానివాడు, ఆగ్రహించనివాడు."

7. *"సాధువు, జగడమాడని వాడు, ధనాపేక్ష లేనివాడు";* KJV – "సహింపుగలవాడు, త్రాగుడు తగవులకు పోనివాడు, జగడమాడనివాడు, ఆశింపనివాడు"; RSV, NRSV – "సాధువు, తగాదాలకు పోనివాడు, డబ్బును ప్రేమించేవాడు కాడు"; ASV – "సాధువు, జగడమాడనివాడు, డబ్బును ప్రేమించువాడు"; NEB – "సహింపుగుణము గలవాడు, తగాదాలనుండి తొలగించుకొనేవాడు"; Phi – "విభేదాలకు పోనివాడు, ధనాన్ని కబళించాలనే ఆశ లేనివాడైయుండాలి"; NIV – "జగడమాడనివాడు, డబ్బును

ప్రేమింపనివాడు."

8. *"తన యింటిని బాగుగా మేనేజ్ చేసేవాడు";* KJV – "తన సొంతయింటిని బాగుగా ఏలువాడు"; RSV, NRSV – "తన సొంత యింటివారిని బాగుగా మేనేజ్ చేసే వాడైయుండాలి"; Con – "తన సొంత యింటివారిని బాగుగా ఏలేవాడు"; Mof – "తన సొంతయింటివారిని తగినట్టు మేనేజ్ చేయగలవాడు"; Beck – "తన సొంత కుటుంబాన్ని బాగా మేనేజ్ చేయాలి"; NIV – "తన సొంత కుటుంబాన్ని బాగా మేనేజ్ చేయాలి."

9. *"పూర్ణ డిగ్నిటితో తన పిల్లలను స్వాధీనపరచుకొనుచు";* KJV – "సంపూర్ణ మాన్యత కలిగి తన పిల్లలను స్వాధీన పరచుకొనుచు"; Way – "నిజమైన డిగ్నిటితో తన పిల్లలను స్వాధీనంలో ఉంచుకొనుచు"; RSV, NRSV – "ప్రతి (మార్గంలో) విధానంలో లోబడునట్లుగాను, మర్యాదగాను తన పిల్లలను ఉంచుకొనుచు"; TCNT – "ఎవరి పిల్లలు స్వాధీనంలో ఉంచబడినట్టును మరియు చక్కగా ప్రవర్తించు వారైనట్టును ఉంచు కొంటారో"; NIV – "అతని పిల్లలు అతనికి తగిన గౌరవముతో లోబడియుంటారు."

10. *"క్రొత్తగా మారినవాడు కాడు";* KJV – "క్రొత్తవాడు"; ASV – "క్రొత్తగా మారినవాడు కాడు"; Tay – "క్రొత్త క్రైస్తవుడు … కాడు"; Mon, RSV, NIV, NRSV – "ఇటీవల మారిన వాడై యుండకూడదు."

11. *"సంఘమునకు వెలుపటి వారితో మంచి పేరు కలిగియుండాలి";* KJV – "వెలుపటి వారిచేత మంచి రిపోర్టు పొందిన వాడైయుండాలి"; RSV, NRSV – "బయటి వారి చేత మంచిగా తలంపబడినవాడై యుండాలి"; NEB – "క్రైస్తవులు కాని పబ్లిక్‌తో,యింకా, మంచి రెప్యూటేషన్ కలిగి యుండాలి"; NIV – "వెలుపటివారితో మంచి రెప్యూటేషన్ కలిగి యుండాలి."

తీతు 1:5–9లో, ఈ క్రింది యోగ్యతలు కన్పిస్తాయి:

1. *"నిందకు పైనున్న వాడు";* KJV, NIV, RSV – "నిందారహితుడు"; TCNT – "నిందలేని శీలముగలవాడు"; Phi – "ప్రశ్నింపబడని నిజాయితీ పరుడు"; Nor – "నిందను అదిగమించిన పేరుగలవాడు."

2. *"విశ్వాసులైన, పిల్లలుగలవాడు";* KJV – "నమ్మకమైన పిల్లలుగలవాడు"; RSV – "అతని పిల్లలు విశ్వాసులు"; ASV – "విశ్వసించిన పిల్లలు గలవాడు"; Knox – "విశ్వాసాన్ని పట్టుకొన్న పిల్లలు గలవాడు"; TCNT – "ఎవని పిల్లలు క్రైస్తవులో"; NIV – "ఎవని పిల్లలు విశ్వాసముంచుతారో"; NRSV – "ఎవని పిల్లలు విశ్వాసులైయుంటారో."

3. *"దుర్వ్యాపారము వలనగాని తిరుగు బాటు చేతగాని నేరము మోపబడని (పిల్లలు కలిగియున్న)";* KJV – "క్రమము లేనివారనియో లేక కలహాలకు పోవువారనో నేరము మోపబడక (నమ్మకస్థులైన పిల్లలు కలవాడు)"; RSV – "దుర్వ్యాపారము చేయువారు లేక లోబడనొల్లనివారు అనే నేరానికి తెరువబడనివారు"; Phi – "విచ్చల విడిగా జీవించు వారు లేదా చట్టాన్ని మీరేవారు అనే నిందలేనివారు"; NIV – "అమానుష్యంగాను, అవిధేయులునే నేరానికి తెరువబడనివారు"; NRSV – "జారులు, తిరుగుబాటు చేయువారని నేరము మోపబడనివారు (పిల్లలు)."

4. *"స్వేచ్ఛాపరుడు కాని, త్వరగా కోపమురాని";* KJV – "స్వేచ్ఛాపరుడుకాని, త్వరగా

కోపపడని"; RSV, NRSV – "కఠినముగాఉండని, లేక త్వరగా కోపమురాని"; NEB – "తనమాట నెగ్గించుకో గోరని లేక ముక్కోపికాని"; Knox – "కఠినుడుకాని, లేక తగవులాడని"; NIV – "తన మాట నెగ్గించు కోగోరని, త్వరగా కోపపడని."

5. *"మద్యమునకు అలవాటుపడని, కొట్లాటకుపోని"*; KJV – "ద్రాక్షారసమునకు యిచ్చుకోని, కొట్టనివాడు"; Mof, RSV – "త్రాగుబోతుకాని లేక ఆగ్రహించని"; Con – "ద్రాక్షారసమును ప్రేమించని, కొట్లాటకుపోని"; NIV – "ఎక్కువగా ద్రాక్షారసమునకు యిచ్చుకోని ఆగ్రహములేని"; NRSV – "మద్యమునకు అలవాటుపడని, లేక ఆగ్రహింపని."

6. *"దుర్లాభమునకు ఆశపడని"*; KJV–"నీచ లాభమునకు యిచ్చుకోని"; RSV, NRSV – "లాభముకొరకు పేరాశలేని"; Nor – "అక్రమ లాభానికి అలవాటుపడని"; TCNT – "లేక ప్రశ్నింపబడే డబ్బు సంపాదన"; Mof – "లేక చిన్న దొంగతనాలకు అలవాటు పడిన"; NIV – "యథార్థతలేని సంపాదనను వెంబడింపని."

7. *"ఆతిథ్యము చేయు, మంచిదానిని ప్రేమించు"*; KJV – "ఆతిథ్యము చేయుటను ప్రేమించువాడు, సజ్జన ప్రియుడు"; RSV, NRSV – "ఆతిథ్యముచేయు, మంచితనాన్ని ప్రేమించువాడు"; Bas – "అతిథులకు తన యింటిని ఫ్రీగా తెరుచువాడు, ఏది మంచిదో దాన్ని ప్రేమించువాడు"; NEB – "ఆతిథ్యముచేయు, సరియైన మనస్సుగల"; NIV – "ఆతిథ్యముచేయు, మంచిదాన్ని ప్రేమించువాడు."

8. *"స్వస్థబుద్ధిగలవాడు, నీతిమంతుడు, పవిత్రుడు, ఆశానిగ్రహముగలవాడు"*; KJV – "బుద్ధిగలవాడు, న్యాయవంతుడు, పరిశుద్ధుడు, మితానుభవుడు"; RSV – "తనకు తాను యజమాని, యథార్థవంతుడు, పరిశుద్ధుడు, తన్ను స్వాధీనం చేసికొనువాడు"; TCNT – "విచక్షణా జ్ఞానం కలవాడు, యథార్థవంతుడు, పరిశుద్ధమైన జీవితంగల మనిషి"; NIV – "తన్ను స్వాధీనం చేసికోగలవాడు, యథార్థవంతుడు, పరిశుద్ధుడు, క్రమశిక్షణ గలవాడు"; NRSV – "జాగ్రత్తగలవాడు, యథార్థవంతుడు, భక్తిగలవాడు, తన్ను స్వాధీన పరచుకొనగలవాడు."

9. *"ఉపదేశమునకనుసరించి నమ్మదగిన బోధను గట్టిగా చేపట్టుకొనువాడునై యుండాలి"*; KJV – "తాను బోధింపబడినట్టు నమ్మదగినది వాక్యమును గట్టిగా చేపట్టువాడై"; RSV –"బోధింపబడినట్టు వాక్యాన్ని స్థిరంగా పట్టుకొనడానికి నిశ్చయించుకోవాలి"; Wms – "నమ్మదగిన సందేశాన్ని హత్తుకొనడంలో కొనసాగాలి"; NIV – "అది బోధింపబడినట్టు నమ్మదగిన వర్తమానాన్ని గట్టిగా చేపట్టాలి"; NRSV – "ఉపదేశాన్ని అనుసరించి నమ్మదగిన వాక్యముపై స్థిరమైన గ్రహింపు ఉండాలి."

ఈ యోగ్యతలన్నింటిని కొన్ని హెడ్డింగుల క్రింద కూర్చవచ్చు. వాటిలో Dick Marcear ఆరు రకాలున్నట్టు చూచాడు.

> 1. సమాజానికి చెందిన లక్షణాలు. అతడు "నిందకు అధికమించిన" వాడైయుండాలి (నిందారహితుడు) (1 తిమోతి 3:2). తన శీలాన్ని ఎవడైనా ఎటాక్ చేసే పక్షంలో, ఎవడూ నమ్మనంతగా అతడు ఆలోచింపబడతాడు. అంతేగాక, సంఘమునకు "వెలుపటి వారివలన మంచి పేరు పొందినవాడై యుండాలి" (1 తిమోతి 3:2). పెద్దగా పనిచేసే వ్యక్తి విశ్వాసులతోనేమి, సంఘమునకు వెలుపటి వారివలన కూడా గౌరవాన్ని చూరగొనాలి.

2. శీలపు లక్షణాలు. అతడు "మితానుభవుడు, ఆశానిగ్రహంగలవాడు, మర్యాదస్థుడు" (1 తిమోతి 3:2). అతడు "మద్యపాని కాదు" (1 తిమోతి 3:3)....

3. మానసిక లక్షణాలు. అతడు "క్రమశిక్షణ గలవాడైయుండాలి" (తీతు 1:8). అతడు "బోధింప సమర్థుడైయుండాలి" (1 తిమోతి 3:2). ఒకడు బోధింపక ముందు, అతడు బోధింపబడినవాడై యుండాలి ... అతడు ఎరిగిన సంగతులను బట్టి, మానసిక సిద్ధపాటునుబట్టి, "ఆరోగ్యమైన బోధచేత యితరులను ప్రోత్సహించువాడై యుండాలి" (తీతు 1:9).

4. వ్యక్తిత్వపు లక్షణాలు. ఒకనికి "వాస్తవాలన్నీ" ఉండవచ్చు, కాని క్రీస్తును అతడు తన జీవితంలో చూపలేకపోతే, అతడు దేవుడు కోరిన నాయకుడు కాడు. అతడు "సాధువైయుండి ... జగడమాడనివాడై యుండాలి" (1 తిమోతి 3:3). తన మాటే "నెగ్గించుకోవాలనుకోనివాడు, త్వరగా కోపపడనివాడు,... ఆగ్రహం లేనివాడు" (తీతు 1:7).

5. కుటుంబ లక్షణాలు. పౌలు యొక్క ప్రశ్నేమంటే– "ఎవడైనను తన యింటివారిని ఏలనేరక పోయినయెడల అతడు దేవుని సంఘమును ఏలాగు పాలించును?" (1 తిమోతి 3:5)....

6. అనుభవ లక్షణాలు. అతడు "క్రొత్తగా క్రైస్తవుడైనవాడై" యుండకూడదు (1 తిమోతి 3:6). "ఇటీవల మారినవాడని" NIV అంది. ఓ విత్తనం వేరుపారాలి, మొక్కను పెంచాలి, ఆ తరువాత ఫలించాలి. ఒక పెద్ద[2] ఎదగాలంటే కాలం పట్టుతోంది.[2]

## యోగ్యతలను వర్తింపజేయడం

రెండు జాబితాలను గూర్చిన ప్రశ్నలున్నాయి. పౌలు దినాల్లో సహితము యివి "యోగ్యతలుగా" పరిగణింప బడ్డాయంటే కొందరు సందేహిస్తారు. మొదటి శతాబ్దంలో అవి అవసరమే గాని నేడు అవి అవసరం లేదని కొందరు నమ్ముతారు. తిమోతి మరియు తీతులో ఉన్న జాబితాలు పరిపూర్ణంగా ఏకీభవించడంలేదు గనుక, అవి కేవలం గైడ్‌లైన్సు లేదు సలహాలు మాత్రమేగాని, అధికారపూర్వకంగా యివ్వబడిన స్థిరమైన యోగ్యతలుకావని ఎక్కువ మంది నమ్ముతారు. పెద్దగా ఉండడానికి అవసరమైన యోగ్యతలను ఆ జాబితాలు యిస్తున్నాయని నమ్మేవారిలో సహితం, అభిప్రాయ భేదాలున్నాయి. "విశ్వాసులైన పిల్లలు" కలిగియుండాలంటే ఏంటి? "ఏక పత్నీ పురుషుడు" అంటే భావమేమి? పెద్ద "బోధించ సమర్థుడయ్యే" ది ఎప్పుడు?

*పెద్దల యోగ్యతల విషయంలో భేదాభిప్రాయాలున్నప్పుడు, స్థానిక సంఘం ఏమి చేయాలి?* ఈ ప్రశ్నలతో క్రైస్తవులు సతమతమౌతూ ఉండగా, ఈ క్రింద యివ్వబడిన సలహాలు, భావాలు సహాయపడవచ్చు.

*తక్కిన వాటన్నిటి క్రింద గీతగీచే* – మొదటి యోగ్యత ఏమంటే – పెద్ద నమ్మకమైన *క్రైస్తవుడై యుండాలి.* స్థానిక సంఘం తక్కిన వాటిని చర్చించుతూ, "అతడు ప్రభువు సంఘములో నమ్మదగిన సభ్యుడేనా?" అనే విదితమైన ప్రశ్నను వారు అడగడానికి మరచిపోతారు.

*మందను నడిపించడంలో గల పెద్ద యొక్క సామర్థ్యానికి ఏమీ సంబంధంలేని యోగ్యతలు చాల ప్రాముఖ్యమైనవన్నట్టు* కొన్ని సార్లు మనం లక్ష్య పెడుతున్నట్టు కన్పిస్తుంది. తక్కిన వాటి మీద దృష్టిని పోగొట్టుకొనేలా కొన్ని యోగ్యతల మీదనే మనం ఎక్కువ ఫోకస్ వేయకుండా ఉందాం.

*ఈ గుణలక్షణాలలోని అనేకాలు ప్రతిక్రైస్తవుడు ప్రదర్శించవలసి యుంటుంది.* ఈ క్రింద యివ్వబడిన చార్టును గమనించు. ఇతర క్రైస్తవులకంటే హెచ్చుయిన ప్రమాణాలకు పెద్ద ఎత్తి పట్టబడి యుండలేదు. అయితే, తక్కిన క్రైస్తవులు చేరడానికి ప్రయాసపడుతున్న ఆత్మసంబంధమైన పరిపక్వానికి ముందుగా చేరుకొని, ఒక గొప్ప డిగ్రీ ఎక్కువగానున్న నమ్మకమైన క్రైస్తవుడే అతడు.

*ఆ యోగ్యతల్లో అనేకములు మోతాదు (డిగ్రీ) హెచ్చుతగ్గులకు సంబంధించిందే.* మనమందరం పాపము, పొరపాట్లు చేస్తుండే కారణాన, పెద్దలనేవారు 100 శాతం"జాగ్రత్త గలవారు, మర్యాదస్థులు, భక్తిగలవారు, ఆశానిగ్రహం గలవారై యుండవలసి యుందా' '? అందువలన, అటు పెద్దలేగాని, యిటు ఏ సభ్యుడేగాని ఆ గుణగణాలేవైనా లోపం లేకుండాలని (పరిపూర్ణంగా ఉండాలని) మనం ఎదురు చూడకూడదు. అయితే, పెద్ద ఈ గుణగణాలలో ఎక్కువ మేరకు, యోచింపదగినంత డిగ్రీ వరకు పెద్ద కలిగి యుండాలి. అంటే దీనికి భావము యోగ్యతలు ప్రాముఖ్యం కావని కాదు సుమీ. యోగ్యతలు తరచుగా హెచ్చుతగ్గులకు (డిగ్రీకి) సంబంధించినవైనా, *అవి తేటగా గోచరించేలా పెద్ద వాటిని కలిగియుండాలి.*

*యోగ్యతలకు వెనుక దాగియున్న ఉద్దేశాన్ని మనం చూడాలి. కొన్ని సంఘటనల్లో ఉద్దేశము చెప్పబడింది.* పెద్ద "తన యింటిని బాగా మేనేజ్ చేయగల" వాడైయుండాలి (1 తిమోతి 3:4) ఎందుకు? "ఎవడైనను తన యింటివారిని ఏలనేరక పోయిన యెడల అతడు దేవుని సంఘమును ఏలాగు పాలించును?" (1 తిమోతి 3:5). అతడు "క్రొత్తగా మారినవాడై" యుండకూడదు. ఎందువలన? అతడు క్రొత్తగా క్రైస్తవుడై యున్నట్టయితే, "అతడు గర్వాంధుడై అపవాదికి కలిగిన శిక్షావిధికి" లోబడే అవకాశముంది (1 తిమోతి 3:6). "సంఘమునకు వెలుపటి వారిచేత మంచి సాక్ష్యము పొందినవాడైయుండాలి." ఎందుకు? లేనట్టయితే, అతడు "నిందపాలై అపవాది ఉరిలో పడిపోయే" అవకాశ ముంటుంది (1 తిమోతి 3:7). అతడు నమ్మదగిన "బోధను గట్టిగా చేపట్టినవాడై" యుండాలి. ఎందువలన? "తాను హితబోధ విషయమై జనులను హెచ్చరించుటకును, ఎదురాడువారి మాట ఖండించుటకును శక్తిమంతుడై యుండాలి" (తీతు 1:9). ఒకవేళ, ఉద్దేశం ప్రత్యేకించి చెప్పబడక పోయినా, దాన్ని నిర్ణయించడానికి మనం ప్రయత్నించాలి.

ప్రతి యోగ్యత వెనుక దాగిన ఉద్దేశాన్ని ఆలోచించడం మన నిర్ణయాలకు తోడ్పడవచ్చు. ఉదాహరణకు, యోగ్యతవెనుక దాగియున్న ఉద్దేశాన్ని ఆలోచిస్తూ ఉంటే, విశ్వాసులైన పిల్లలు కలిగియుండాలనే అవసరతకు (తీతు 1:6). పిల్లలను కనగలగడానికి సంబంధం కలిగియుండ నవసరం లేదు. పెంచుకున్న బిడ్డను, లేక బిడ్డలను దేవుని వాక్య ప్రకారం జీవించేలా పెంచగలిగినప్పుడు, ఆ సందర్భంగా కావలసిన యోగ్యత సంతృప్తిపరచబడుతుంది.

ఈ యోగ్యతల విషయంలో యిరు పక్షపు అంతాలకు లాగకుండా చూచుకొనడం అవసరం: "ఏది పోయినా" అన్నట్టు ఏ మనుష్యుడు ఎన్నడూ యోగ్యత పొందకుండేలా స్ట్రిక్ట్‌గా వర్తింపజేయకుండాలి. కొందరు అసాధ్యమైన ప్రమాణాలను నిలుపుతారు, పెద్ద అంటే పరిపూర్ణుడై యుండాలి, ఎన్నడూ ఏ తప్పిదం చేయని వాడైయుండాలని వారు నమ్ముతున్నట్టున్నారు. అలాటి భావం చెప్పడంవలన బైబిలు యివ్వబడుతున్న కాలంలోగాని,

నేడుగాని ఎవడూ యోగ్యుడైయుండవల్లపడదు. పెద్ద అంటే "బోధింపదగిన" వాడైయుండాలి. గనుక, పెద్ద చాలామంచి సువార్తికుడో లేక ఉపదేశకుడో అయ్యుండాలని కొందరు నమ్ముతారు.

ఇతరులకైతే దాదాపు ఏ ప్రమాణాలు (standards) లేనేలేవు. ఒక క్రైస్తవుడు వివాహం చేసికొని, ఆ దంపతులు బాప్తిస్మం పొందిన బిడ్డలను కలిగియున్నట్టయితే, అతనికి మిగిలిన యోగ్యతలు ఉన్నా లేకపోయినా, అతడు ఆటోమేటిక్‌గా పెద్దకు యోగ్యుడేయని వారు ఆలోచన చేస్తున్నట్టున్నారు. వారు "ఆ పనికి ఎదుగుతారనే" ఉద్దేశంతో స్థానిక సంఘాలు యోగ్యతలు పొందని వారిని పెద్దలుగా నియమించే అవకాశముంది. స్థానిక సంఘంలో పెద్దలను నియమించడం అనేది పేరు ప్రఖ్యాతులకు బహుమతిగానో, లేక సమాజంలో గుర్తింపు కొరకు ప్రాకులాడడమో అయ్యుండవచ్చు. ఈ రెండు సందర్భాల్లోను, ఆత్మ సంబంధమైన లక్షణాలకు ఏ గౌరవమూ లేదన్నమాటే.

ఈ రెండు విరుద్ధ అంతాలకు మధ్య ఎక్కడో – అంటే ఒక వైపు ఎక్కువైన కఠినత్వాన్ని వర్తింపజేయడానికిని, మరోవైపు హద్దులన్నిటిని అలక్ష్య పెట్టడానికినీగల మధ్య స్థితిలో సంఘము సామర్థ్యముగల మనుష్యులను కనుగొని, పరిపూర్ణులు కారనుకో, అయితే నిజంగా యోగ్యతలు గలవారిని పెద్దలుగా నియమించుకోవాలి.

పెద్దలుగా నియమింపబడడానికి ఎవరు తగిన యోగ్యతలు గలవారో నిర్ణయించుకొనడానికిని, కడకు ప్రతి స్థానిక సంఘానికి మనము స్వేచ్ఛనివ్వవలసి యుంటుంది. స్థానిక సంఘం యొక్క స్వతంత్ర ప్రతిపత్తి (స్వయం పాలన) అనే దానికి అర్థమేదైనా ఉంటే, (1) "విశ్వాసులైన పిల్లలుగల" వారు, "ఏక పత్నీ పురుషుడు," "బోధింప తగినవాడు" అనేవాటి భావాన్ని గూర్చియు, యితర యోగ్యతలకు సంబంధించిన వాటిని గూర్చియు వారే నిర్ణయించుకోవాలి. మరియు (2) మనుష్యులను ఏరుకొని ఆ యోగ్యుల విషయంలో తమ గ్రహింపు మేరకు వారే పెద్దలను నియమించాలి.

## పెద్దల యోగ్యతలు నాయకత్వపు యోగ్యతలతో పోల్చడం

నేడు సిఫారసు చేయబడే నాయకత్వపు గుణగణాలతో ఈ యోగ్యతలు ఎలా పోల్చబడతాయి? తన పుస్తకంలో, James Wilburn[3] పది "నాయకత్వపు గుణగణాలను" గూర్చి చర్చించాడు: (1) నాయకత్వపు కోర్కె, (2) ఉత్సాహం, (3) ఆత్మ విశ్వాసము, (4) దీనస్వభావము, (5) ఎదిగే అలవాటు, (6) గురి, (7) తెలివి (జ్ఞానం), (8) పంచుకొనే స్వభావం, (9) ఊహించడం, (10) స్థిరత్వము. Kenneth Gangel అనే వ్యక్తి మరొక మూలాన్ని తన రచనలో "అయిదు ప్రాథమిక మరియు ఆరు నాయకత్వపు సెకండరీ లక్షణాలను కోట్ చేశాడు":

> ... రచయితలు ... యితరుల మనోభావాలను గ్రహించడం, సమూహిక సభ్యత్వం, ఆలోచన సర్జెన్సీ (వదరబోతత్వం, ఉల్లాసముగానుండు, దయగల స్వభావము, ఉత్సాహము, వ్యక్తపరచగల శక్తి, మెలకువ కలిగియుండడం, ఒరిజినాలిటి) మరియు ఉద్వేగపు స్థిరత్వము.
>
> సెకండరీ గుణగణాల జాబితాలో చేర్చబడినవి – నాయకత్వము కొరకైన అపేక్ష, వివేకము, సామర్థ్యము ఏక దీక్షగా చేయు ఆత్మవిశ్వాసము, మరియు నాయకత్వాన్ని పంచుకోగల సమర్థత.[4]

ఈ జాబితాలు 1 తిమోతి, తీతులలోని జాబితాలతో పోల్చినప్పుడు, పోలికకంటే, వ్యత్యాసాలే ఎక్కువగా ఉన్నాయి.[5] ఉదాహరణకు, పెద్దలకు ఉత్సాహము, ఊహ, ఆత్మవిశ్వాసము, గురితోకూడిన దృష్టి, తెలివి లేక వాగ్ధాటి ఉండాలని పౌలు చెప్పనేలేదు. ఇంతకు మించి, మనం ముందుగా గమనించినట్టయితే, వ్యాపారం, క్రీడారంగం, మిలిటరిలోని నాయకత్వపు లక్షణాలను మనం పట్టీవేయ ప్రయత్నించినట్టయితే, యింకా ఏ గుణగణాలను మనం యిందులో చేర్చుతాం? యథార్థంగా మనం బదులిచ్చినట్లయితే, 1 తిమోతి 3 మరియు తీతు 1లో కనుగొనే యోగ్యతలకు మనం వేసే గుణగణాల జాబితాకు కామన్‌గా ఏదీ ఉండకపోవచ్చు.

దీనినిబట్టి మనం సంగ్రహించవలసింది ఏమి? 1 తిమోతి 3, మరియు తీతు 1లో సూచింపబడిన యోగ్యతలు ఒక నిర్దిష్టమైన నాయకత్వం కొరకు ఉపయోగించడానికి ఉద్దేశింపబడినట్టు రీజనబుల్ అయిన నిర్ణయానికి రాగలమనిపిస్తుంది. ఈ యోగ్యతలుగల మనుష్యులు మరొక రకమైన నాయకత్వానికి యోగ్యతలు పొందినవారు కావలసిన అవసరంలేదనేది దీన్ని వెంబడిస్తుంది, మరియు వేరే విధములైన నాయకత్వానికి యోగ్యతలు పొందినవారు ఈలాటి గ్రహింపు రెండు పొరపాట్లు చేయకుండ మనకు సహాయపడవచ్చు: (1) ఇతర రంగాల్లో నాయకులు కానందున కొంతమంది యిక్కడ యోగ్యులుకారని యోచించడం, మరియు (2) ఇతర రంగాల్లో వారు నాయకులు గనుక కొంతమంది యిక్కడ యోగ్యులై యున్నారని యోచించడం (ఈ రెండూ పొరపాట్లే).

## పెద్దలయొక్క నియమం

స్థానిక సంఘంలో పెద్దలుగా సేవ చేయునట్లు యోగ్యులైన మనుష్యులను ఏర్పరచుకొని (ఆ పనికి) నియమించడానికి ఏ పద్ధతిని అనుసరించాలి? ఒక సందర్భంలో (తీతు అనే) సువార్తికుడు పెద్దలను నియమించినట్టు (అభిషేకించి, లేక ప్రత్యేకపరచినట్టు) క్రొత్త నిబంధన సూచిస్తుంది (తీతు 1:5). మరియొక సందర్భంలో, అపొస్తలుడు అతని జతపనివాడు (పౌలు, బర్నబాలు) పెద్దలను నియమించినట్టుంది (అపొ. 14:23) ఈ మనుష్యులు పెద్దలను నియమించినప్పుడు, ఏ విధానాన్ని అనుసరించారో అది మనకు బయలుపరచలేదు. పెద్దలు ఎవరైయుండాలో ఇతరుల ప్రమేయంలేకుండ తమంతటతామే నిర్ణయించి, బహుశా, సంఘంయొక్క జోక్యంలేకుండ వారిని నియమింపకపోయి ఉండవచ్చు.

పెద్దలను ఎలా సెలెక్టు చేసికోవాలి? ఈ ప్రశ్నకు క్రొత్త నిబంధన ప్రత్యేకించి జవాబు యివ్వలేదు, కాని అపొ. 6లో, సంఘంలోని ఒక ప్రత్యేకమైన పనికి మనుష్యులను వేరుపరచుకొన్న ఒక మాదిరిని అది యిస్తుంది. ఆ సందర్భంలో యిలా జరిగింది: (1) ఈ పాత్రలను పూరించడానికి తగిన మనుష్యులకు అపొస్తలులు యోగ్యతలను సూచించారు: "అప్పుడు పండ్రెండుగురు అపొస్తలులు తమ యొద్దకు శిష్యుల సమూహమును పిలిచి … సహోదరులారా, ఆత్మతోను జ్ఞానముతోను నిండుకొని మంచి పేరు పొందిన యేడుగురు మనుష్యులను మీలో ఏర్పరచుకొనుడి. మేము వారిని ఈ పనికి నియమింతుము" (అపొ.

6:2, 3). (2) ఆ యోగ్యతలు ఎవరు కలిగియున్నారో వారిని సంఘమంతయు తమ సభ్యులలో నుండి ఏర్పరచుకొన్నది: "ఈ మాట జన సమూహమంతటికి యిష్టమైనందున వారు, … (ఏడుగురిని) ఏర్పరచుకొని" (అపొ. 6:5). (3) అపొస్తలులు వారి మీద తమ చేతులుంచి, వారిని ఆ పనికి నియమించారు: "వారిని అపొస్తలులయెదుట నిలువబెట్టిరి; వీరు ప్రార్థన చేసి వారిమీద చేతులుంచిరి" (అపొ. 6:6).

నేడు పెద్దలను ఏర్పరచుకొని, నియమించుకొనడానికి ఆ ఉదాహరణ మంచి విధానంగా సలహాయిస్తుంది: (1) దైవ ప్రేరేపితులైన అపొస్తలుల ద్వారా యోగ్యతలు ముందుగానే సూచింపబడ్డాయి. (2) సువార్తికుని ద్వారాగాని, ఉపదేశకుని ద్వారాగాని పెద్దల యోగ్యతలు స్థానిక సంఘం ఎదుట చర్చించబడతాయి. ప్రభువు మందను కాయడానికి గాను కాపరులను ఎన్నిక చేసికొనడంలో సంఘ సభ్యులు ముందుగానే బాగా బోధింపబడవలసి యుంటుంది. (3) వారి సభ్యులలో ఏ మనుష్యులు నిజంగా ఆ యోగ్యతలు కలిగియున్నారో తీర్మానించుకొనడానికి సంఘమంతటికి పాలుంది. క్రొత్త నిబంధన గైడ్‌లైన్సును అనుసరించి సంఘము దాని నాయకులను ఏరుకొంటుంది. (4) అప్పుడు పెద్దలు నియమింపబడతారు (అభిషేకింపబడతారు) లేదా సంఘ సేవలో, తమ పనులమీద వారు నియమించబడతారు.

## ముగింపు

పెద్దలను ఎన్నిక చేసికొనడంలో గొప్ప జాగ్రత్త తీసికొనవలసియుంది. ఒకని పెద్దను "కాకుండ చేయడం" కంటే, పెద్దగా చేయడం సులభమని ఒక వ్యక్తి అన్నాడు. యోగ్యతలులేనివాడని ఆలస్యంగా నిర్ణయించుకొని పెద్దయొక్క పదవినుండి ఒకని తొలిగించ ప్రయత్నించడం బహు ఘోరమైన కష్టమౌతుంది మరియు అది తరచుగా సంఘమునకు గొప్ప సమస్యలను తెచ్చి పెడుతుంది. పెద్దగా నియమింపబడకముందు ఒక మనిషి క్రొత్త నిబంధన సూచించిన యోగ్యతలు కలిగియున్నాడనే విషయంలో పరిపూర్ణమైన ఏకగ్రీవం లేకపోయినా, అత్యధికమైన అంగీకారం ఉండేలా చూడాలి – అప్పటికి కూడా, తన్ను నియమించినందువలన కాలక్రమంలో సమస్యలు ఏర్పడే అవకాశమున్నట్టు ముందుగా చూడగలిగినట్టయితే, అట్టివారిని పెద్దగా నియమించకుండా ఉండాలి.

సూచనలు

[1]పర్యాయ తర్జుమాలలో ఎక్కువ భాగం ఈ క్రింది రచననుండి తీయబడ్డాయి: Curtis Vaughan, ed., *The New Testament From 26 Translations* (Grand Rapids, Mich.: Zondervan, 1967). ఎబ్రివేషన్స్‌కు అర్థాలు 13 పేజీలో కనుగొనవచ్చు. [2]Dick Marcear, "Who Can Serve as Elder?" *The Eastside Bulletin*, Eastside church of Christ, Midwest City, Okla. (21 October 1979). [3]James Wilburn, *Leadership for Christ in the Local Church* (Wichita Falls, Tex.: Faith Press, 1963), 20-54. [4]Kenneth O. Gangel, *Leadership for Church Education* (Chicago: Moody Press, 1970), 162, citing Charles E. Hendry and Murray G. Ross, *New Understandings of Leadership*, 43, 64-85. [5]*Leadership for Christ in the Local Church* అనేదానిలో, ఫెయిర్‌గా చెప్పాలంటే, James Wilburn, స్థానిక సంఘంలో పెద్దగా ఉండడానికి అవసరమైన గుణగణాలను చెప్పకపోయి ఉండవచ్చు, కాని యింతకు ముందే నాయకుడైనవాడు పెంచుకొనేలా ప్రయత్నించవలసిన గుణగణాలను గూర్చి అయ్యుండవచ్చు.